మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 4 డిసెంబరు 2023 పేజీలు 8

- కొడంగల్ నుండి సియం అభ్యర్థి రేవంత్ రెడ్డి భారీ విజయం
- మహబూబ్‌నగర్‌లో విజయ ఢంఖా మోగించిన హస్తం
- మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి ఓటమి
- రెండు స్థానాలకే పరిమితమైన బిఆర్‌యస్
- సంబురాల్లో మునిగిన కాంగ్రెస్ శ్రేణులు
- వనపర్తిలో మంత్రి కారుపై దాడి












# పాలమూరులో.. హస్తం హవా

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్:** కాంగ్రెస్‌కు పూర్వ వైభవం వచ్చింది. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులు మెజార్టీ స్థానాలో విజయ ధంఖా మ్రోగించారు. మొత్తం 14 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల పోలింగ్ జరుగగా ఆదివారం ఫలితాలు వెలువడ్డాయి. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సియం అభ్యర్థి రేవంత్ రెడ్డి ఊహించిన మెజార్టీతో కొడంగల్‌లో విజయం సాధించారు. ఉమ్మడి జిల్లాకు చెందిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి నిరంజన్ రెడ్డి ఎన్నికల్లో ఓడిపోయారు. మంత్రి నిరంజన్ రెడ్డి ఓడిపోయి కౌంటింగ్ కేంద్రం నుండి తిరుగు ప్రయాణం అవుతుండగా కొంతమంది ఆయన కారు పై దాడి చేయడంతో అద్దాలు పగిలాయి అని సమాచారం. మహబూబ్‌నగర్‌లో మరో మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఓడిపోతున్నానని తెలిసి కౌంటింగ్ కేంద్రం నుండి బయటకు వెళు_ుండగా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నడిగడ్డ ప్రాంతంలోని అలంపూర్ గద్వాల రెండు నియోజకవర్గాల విజయంతో టిఆర్‌యస్ సరిపెట్టుకుంది. రాజకీయ పరిశీలకులు, విశ్లేషకులు, మేధావుల అంచానల మెరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ విజయం సాధించడంతో 12 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగారు. కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీచేసిన మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలోని మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుండి యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల నుండి అనురూధ్ రెడ్డి, దేవరకద్ర నుండి జి. మధుసుదన్ రెడ్డి గెలుపొందారు. అదేవిధంగా నారాయణపేట జిల్లాలోని కొడంగల్ నుండి యెనుముల రేవంత్ రెడ్డి, నారాయణపేట నియోజకవర్గం నుండి ఫర్ణిక రెడ్డి, మక్తల్ నియోజకవర్గం నుండి వాకిట శ్రీహరి విజయం సాధించారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ నుండి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి నుండి కసిరెడ్డి నారాయణ రెడ్డి,

మిగతా 2లో

## నాగర్‌కర్నూల్ జిల్లాలో

# చెయ్యిదే పైచేయి

- కొల్లాపూర్ అచ్చంపేటలో కాంగ్రెస్ దూకుడు
- ఉత్కంఠ మధ్య నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో కాంగ్రెస్ గెలుపు







**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. జిల్లా పరిదిలోని నాలుగు నియోజక వర్గాల్లో హస్తంహవా చాటుకుంది. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కూచకుళ్ల రాజేష్ రెడ్డితనసమీప ప్రత్యర్థి బిఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి జనార్ధన్ రెడ్డిపై 5371ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు తన సమీప ప్రత్యర్థి బిఆర్‌ఎస్‌కు చెందిన బీరం హర్షవర్ధన్ రెడ్డిపై 30వేలకు



## పాలమూరులో హస్తం హవా

(మొదటిపేజీ తరువాయి)



అచ్చంపేట్ నుండి డా॥ వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ నియోజవర్గం నుండి కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, వనపర్తి జిల్లాలోని వనపర్తి నియోజకవర్గంలో తూడి మేఘారెడ్డి, షాద్‌నగర్ నియోజకవర్గం నుండి ఈర్లపల్లి శంకర్ ఘనవిజయం సాధించారు. జోగులంబ గద్వాల జిల్లాలోని గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల నుండి టిఆర్‌యస్ అభ్యర్థులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజేయుడు గెలుపొందాడు. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ జిల్లా ఓట్ల లెక్కింపు కేంద్రం పాలమూరు యూనివర్సిటిలో నిర్వహించారు. దేవరకద్ర, మహబూబ్‌నగర్, జడ్చర్ల నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జరిగింది. దేవరకద్ర నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ఉత్కంఠతకు దారి తీసింది. ప్రతి రౌండ్‌లో టిఆర్‌యస్, కాంగ్రెస్ మధ్య స్వల్ప ఓట్ల లీడ్ రావడంతో ఈ రెండు పార్టీల్లో టెన్షన్ మొదలైంది. చివరి రౌండుల్లో కాంగ్రెస్ అభ్యర్థి జి. మధుసుధన్ రెడ్డి స్వల్ప ఓట్ల మెజార్టీతో గట్టెక్కారు.

**పాలమూరులో కాంగ్రెస్ భారీ విజయోత్సవ ర్యాలీ..**

రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఘనవిజం సాధించింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 స్థానాలకు గాను 12 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. మహబూబ్‌నగర్ యంఎల్‌ఏగా గెలుపొందిన యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పాలమూరు యూనివర్సిటీ కౌంటింగ్ కేంద్రం నుండి బండమీదిపల్లి, మేనక టాకీస్, ఆశోక్ టాకీస్ చౌరాస్తా, కొత్త బస్టాండ్ మీదుగా కాంగ్రెస్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడల్లలో భాణాసంచ పేల్చారు. పలుచోట్ల స్వీట్లు పంపిణి చేశారు. యంఏల్‌ఏ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తనకు భారీ మేజార్టీతో గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ విజయానికి కృషి చేసిన నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. విజయోత్సవ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు ఉబెదుల్ల కొత్వాల్, వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, యన్.పి. వెంకటేష్, యం. సురందర్‌రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, బురుజు సుధాకర్ రెడ్డి, రాధ అమర్, రాఘవేందర్‌రాజు, ఆనంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లాలో చెయ్యిదే పైచేయి

(మొదటిపేజీ తరువాయి)

పైగా ఓట్ల తేడాతో విజయం సాదించారు. అచ్చంపేట నియోజకవర్గానికి సంబందించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.సి వంశీకృష్ణతన సమీప ప్రత్యర్థి బిఆర్‌ఎస్‌కుచెందిన గువ్వల బాలరాజుపై 49,326 మెజారిటీతో విజయం సాదించారు. కల్వకుర్తి నియోజక వర్గానికి సంబందించి సమీప బిజెపిఅభ్యర్థి టి.ఆచారిపై 5,410మెజారిటీతో గెలుపొందారు.

**మొదటి రౌండ్‌నుండి ఆధిక్యతనే..**

అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రారంభమైన మొదటి రౌండ్‌నుండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తమ ఆధిక్యతను చాటుకుంటూ వచ్చారు. నాగర్‌కర్నూల్‌లో మాత్రం మొదటి మూడు, ఐదు రౌండ్లలో బిఆర్‌ఎస్ పార్టీ దాదాపు 2607ఓట్ల ఆధిక్యత సాదించింది. 6వ రౌండ్‌నుండి కాంగ్రెస్ పార్టీ మెజారిటీ క్రమంగా పెరుగుతూ బిఆర్‌ఎస్ సాదించిన మెజారిటీని దాటి చివరి వరకు మెజిరిటీ కొనసాగిస్తూ 5,371ఓట్లతో గెలుపొందాడు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్‌కు సంబందించి ఉద్యోగులు ప్రభుత్వంపై తమ ఆగ్రహాన్ని స్పష్టంగా చూపించారు. నియోజకవర్గంలో మొత్తం 1519బ్యాలెట్ లకు గాను 1048ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థి రాజేష్ రెడ్డికి రాగా బిఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డికి కేవలం 283 ఓట్లు మాత్రమే పోలయ్యాయి.

## వంద టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్న అభిమాని



**ఆత్మకూరు మేజర్ న్యూస్ :** మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి గెలిస్తే గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో 100 టెంకాయలు కొడతానని మొక్కులు చేసుకున్న కాంగ్రెస్ నాయకురాలు బాలకిష్టాపూరం అనిత. ఆయన గెలిచిన అనంతరం ఆదివారం ఆలయంలో టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# కాంగ్రెస్ గెలుపుతో ఆడంబరంగా సంబరాలు

**చిన్నంబావి మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండలంలోని బెక్కెం మరియు పలు గ్రామాలలో కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్‌ఎమ్మెల్యే అభ్యర్థిగా జూపల్లి కృష్ణారావు భారీ మెజార్టీతో గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు బాణాసంచారాలు పేల్చి జై జూపల్లి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు 20 రౌండ్లు పోలింగ్ నిర్వహించగా ప్రతి రౌండ్లో జూపల్లి కృష్ణారావు మెజార్టీ సాధిస్తూ 24442 భారీ మెజార్టీతో గెలుపొందారు దీంతో ప్రతి రౌండ్ కు మెజార్టీ రావడంతో ఫోన్ల ద్వారా సమాచారం తెలుసుకొని మండలంలోని గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్లపై వచ్చి నృత్యాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీకి జై కొట్టారు ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు మండల కాంగ్రెస్ నాయకులు చిదంబర్ రెడ్డి ,ఈదన్న యాదవ్, బెక్కెం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మందడి కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు బలకిష్టయ్య, రామస్వామి, గట్టు, అల్లం కురుమూర్తి, ఉమేష్, వెంకటస్వామి, మందడి మధు, సందు కృష్ణ రెడ్డి, యువనాయకులు నూకల మహేష్,షమీర్ పాషా,వంశీ,అనుకలి మహేష్,ప్రసాద్, జుర్రు రాజు, బాలకృష్ణ

**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఆదివారం నాడు ఎమ్మెల్యే గెలుపు సంబరాలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు, సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుది మెగా రెడ్డి గెలుపు సాధించిన పట్ల మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తూ గెలుపు సంబరాలు జరుపుకున్నారు.

**ఆత్మకూర్ మేజర్ న్యూస్ :** మక్తల్ నియోజకవర్గ శాసనసభ ఎన్నికల ఫలితాలలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి పై కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి 21 రౌండ్లలో 16994 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో మండల పరిధిలోని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆదివారం గాంధీ చౌరస్తాలో ప్రధాన కూడలిలో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అలాగే కాంగ్రెస్ జెండాలు పట్టి వాకిటి శ్రీహరికి జై జై కాంగ్రెస్ జై జై రేవంత్ రెడ్డి సీఎం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామాల నాయకులు నాగరాజు గౌడ్ ప్రశాంత్ కుమార్ రెడ్డి గంగాధర్ గౌడ్ పరమేష్ శీను రహమతుల్లా ఎస్టిడి శ్రీను గాలి పంపు శీను పలువురు గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

**వంగూరు మేజర్ న్యూస్.** మండలంలో అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా అచ్చంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంతో గురువారం కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గువ్వల బాలరాజు పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ 50 వేల మెజార్టీతో విజయం సాధించడంపై మండలంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బైక్ ర్యాలీలతో పాటు నినాదాలు చేస్తూ డీజే పాటలతో నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.

**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా ఎమ్మెల్యే స్థానాలను గెలిచింది. ఆదివారం దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే ఓట్ల లెక్కింపు లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి మధుసూదన్ రెడ్డి సమీప ప్రత్యర్థి బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి పై 1392 ఓట్లతో విజయం సాధించారు. ఉదయం నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగానే ప్రతి రౌండ్ లో ఉత్కంఠ నెలకొంది. చివరగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి మధుసూదన్ రెడ్డి విజయం సాధించడంతో మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు మండలంలోని ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి, మిఠాయిలను పంచి సంబరాలను చేసుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన జిఎంఆర్ స్వగ్రామమైన ధమగ్నాపూర్ గ్రామంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

**కోయిలకొండ మేజర్ న్యూస్** నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నారాయణపేట ఎమ్మెల్యే అభ్యర్థి పర్ణిక రెడ్డి విజయం పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం మండల కేంద్రంలోని స్వామి వివేకానంద చౌరస్తాలో ట పాకయాలు కాలుస్తూ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశీర్వాదం వలెనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కార్యకర్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రవి,రాములు గౌడ్, ఎంపీటీసీ రోజా జగన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షులు గౌస్, ఉప సర్పంచ్ ఖాజా నవాజ్, నాగ రాజు, పాషి,రామస్వామి, రాజు గౌడ్,విక్రంతేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.















# కాంగ్రెస్ నాయకుల సంబరాలు








**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు సంబరాలు జరుపుకున్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుడి మెగా రెడ్డి వనపర్తి ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీ తోగెలవడం సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ నాయకు లు టపాకాయలు పేల్చి డప్పు మేళలతో సంబరాలు జరుపుకున్నారు గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోవడంతో నిరాశతో ఉన్న కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని సంతోషం వ్యక్తం చేశారు పెద్ద మొత్తంలో సంబరాలు జరుపుకున్నారు.

**ధన్వాడ మేజర్‌న్యూస్:** ధన్వాడ పట్టణానికి చెందిన దివంగత మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డి కుమారుడైనటువంటి దివంగత చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి కూతురు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఎమ్మెల్యే కావడంతో ధన్వాడలోని చిట్టెం అభిమానులు, శివ కుమార్ రెడ్డి అభిమానులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ఆనందంతో స్వీట్లు పంచుకుని బాణాసంచా పేల్చారు.

**అడ్డాకుల, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో, దేవరకద్ర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించినందుకు మండల కేంద్రముతో పాటు వివిధ గ్రామాలలో ఆదివారం బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. మహిళలు బొడ్డెమ్మలు చేయగా, యువకులు డిజే డ్యాన్సులు చేశారు. అనంతరం గ్రామంలోని పుర వీధుల్లో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, అడ్డాకుల ఉప సర్పంచ్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు మద్దూరు సాయిరెడ్డి, సురేందర్ రెడ్డి, కొండా రెడ్డి, రాములు, రహీమ్, రామలింగం, రవీందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఖాజా మైనొద్దిన్, నవీన్ చారి, నిరంజన్ గోరి, రాజవర్ధన్ రెడ్డి, హన్మంతు, ప్రేమ్ కుమార్, మోహన్, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గ జీ. మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యే కావడంతో కౌకుంట్ల మండల కేంద్రంలో కౌకుంట్ల సర్పంచ్ స్వప్న కిషన్ రావు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, ఆనందంతో స్వీట్లు పంచుకొని బాణసంచ పేల్చారు.

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్టి జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి తెరాస అభ్యర్థి పైన 562 ఓట్లతో విజయం సాధించినందుకు మండల కేంద్రముతో పాటు. మండల పరిధిలోని పెద్దరాజమూర్ .నాగారం గోపనపల్లి . పేరూరు. చిన్న రాజాపూర్ వివిద గ్రామాలలో కూడా బాణాసంచా కాల్చి. డీజే సప్పులతో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామంలోని పుర వీధుల్లో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర. మండల నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి .అంజన్ కుమార్ రెడ్డి .గోవర్దన్ ఫారుక్ అలీ. జవహర్. టిసి వర్మ మండల కార్యకర్తలు నాయకులు.

# కోటిలింగేశ్వర స్వామి ఆలయంలో కోటిలింగాల ప్రతిష్ట




**కొత్తకోట మేజర్ న్యూస్ :** కొత్తకోట మండల పరిధిలో ని కానాయపల్లి స్టేజి దగ్గరగలసు ప్రసిద్ధమైన శ్రీకోటిలింగేశ్వర దత్తదేవస్థానములో నూతనంగా ప్రతిష్టిస్తున్న కోటి శివలింగాల ప్రతిష్టలో బాగంగా ఆదివారం ఏడవ రోజు కోటిలింగాల ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. మొదట రుద్రహెూమంతో ప్రారంభమై 20 శివకోటి యంత్రాలకు రుద్రాభిషేకం నిర్వహించి అట్టి శివకోటి యంత్రాలను భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ స్వహస్తాలతో ప్రతిష్ట చేసుకొన్నారు. ఈ ప్రతిష్ట కార్యక్రమం కార్తీకమాసం నుంచి మాసశివరాత్రి వరకు పదిహేను రోజుల పాటు ప్రతిరోజు జరుగుతుందని ఆలయ నిర్వాహకులు శేఖరయ్య తెలిపారు. పూజలో పాల్గొన్న భక్తులకు ఆలయ ధర్మకర్త మహేశ్వర్ భక్తులకు తీర్థప్రసాదాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# బిజెపి నాయకుల సంబరాలు




**గద్వాల మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ మధ్యప్రదేశ్ రాజస్థాన్, చత్తీస్గడ్ లలో ప్రభుత్వం ఏర్పాటు కు మార్కు దాటిన సందర్భంగా, తెలంగాణ రాష్ట్రం కామారెడ్డి లో ఇద్దరూ ముఖ్యమంత్రి అభ్యర్థులను ఓడించి కాటేపల్లి వెంకట రమణ రెడ్డి గెలిచిన సందర్భంగా ఆదివారం గద్వాల పట్టణంలోని వైఎస్సార్ చౌక్ దగ్గర అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మీర్జాపురం రామచంద్ర రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షుడు దరూర్ కిష్టన్న, కౌన్సిలర్ త్యాగరాజు, మండల అధ్యక్షుడు పాల్వాయి రాముడు, బిజెపి నాయకులు మల్లందొడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, బిజ్జరం తిమ్మారెడ్డి, రఘు గౌడ్, ఎల్కూరు మహేష్, గీత రెడ్డి, సాయి నాథ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ విజయంతో సంబరాలు



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి విజయుడు ప్రత్యర్థి సంపత్ కుమార్ కాంగ్రెస్ పై 30.573 వేల భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా అయిజ యస్సి కాలనీలో కౌన్సిలర్ నాగమ్మ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు.మరోవైపు విజయుడు అలంపూర్ నియోజకవర్గ ఓటర్లకు, ప్రజలకు గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.

## విజేయుడు గెలుపుపై మండల నాయకుల సంబురాలు



**మానవపాడు మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ పై 30,573 ఓట్ల భారీ మెజారిటితో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజేయుడు పొందారు.దీంతో మండల నాయకులు కార్యకర్తలు, అభిమానులు మండల కేంద్రంలోని సర్కిల్ లో బాణాసంచా కాల్చి జై బీఆర్ఎస్ జై చల్లా అంటూ నినాదాలు చేస్తూ ఆనందోత్సాహాలతో విజేయుడుకి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు మంచి ప్రజాపాలన అందించేందుకు కృషి చేస్తానని విజేయుడు తెలిపినట్లు వారు చెప్పారు.కార్యక్రమంలో హరినాథ్ రెడ్డి ,మల్లికార్జున్ రెడ్డి,దామోదర్ రెడ్డి,గొల్ల వెంకట్రాముడు,డిసి మురళీధర్ రెడ్డి,అయ్యన్న ,హుస్సేన్ ,వీరపోగు శ్రీనివాస్, ఆశన్న,జగ్గుల మద్దిలేటి,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సంబరాలు



**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు విజయం సాధించడంతో ఎర్రవల్లి మండల కేంద్రంలో ఆదివారం పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లవెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని వారు తెలిపారు. ఉమ్మడి ఇటికాల మండలంలో 5000 పైగా బిఆర్ఎస్ కి లీడ్ ఇవ్వడంతో నాయకులు సంబరాలు చేసుకున్నారు నాయకులు శ్రీధర్ రెడ్డి. రంగారెడ్డి. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగన్న.రఘు సాగర్. కృష్ణ సాగర్. కృష్ణ. రాముడు.పరుశరాముడు టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## ఎవ్వరు అధైర్య పడోద్దు కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటా : లక్ష్మారెడ్డి

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** తన కోసం కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని లక్ష్మారెడ్డి బరోసా ఇచ్చారు. అధికారం ఉన్న లేకున్నా ఎప్పటి లాగానే నమ్ముకున్న కార్యకర్తలకు అందుబాటులో ఉంటా నా కోసం అహర్నిశలు కష్టపడ్డాప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని సూచించారు.



## ఎమ్మెల్యేగా ధ్రువీకరణ పత్రము అందుకున్న జిఎంఆర్

**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** చిన్న చింతకుంట మండలంలోని దమగ్నాపూర్ గ్రామానికి చెందిన దేవరకద్ర నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి, మధుసూదన్, రెడ్డి ఎమ్మెల్యేగా విజయము సాధించడంతో ఆదివారం జిల్లా ఎన్నికల అధికారులు దేవరకద్ర నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి చేతుల మీదుగా ఎమ్మెల్యే గా గెలుపొందిన ధ్రువీకరణ పత్రాన్ని జి, మధుసూదన్ రెడ్డి అందుకున్నారు.




## కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

**లింగాల, మేజర్ న్యూస్:** శాసనసభ సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజార్టీ సాధించడంతోపాటు అచ్చంపేట నియోజకవర్గం హస్తగతం అవుతూ శాసనసభ్యులుగా రెండవసారి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గెలుపొందడం పట్ల మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. కాంగ్రెస్ కు చెందిన డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ కు చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పై 49వేల 326 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించడంతో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటయ్య ఆధ్వర్యంలో లింగాల ప్రధాన రహదారి గుండా ర్యాలీలను నిర్వహించి, బాణాసంచ కాలుస్తూ విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలను పంపిణీ చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చుతూ తెలంగాణను ఇచ్చిన సోనియాగాంధీకి ప్రజలు ఇచ్చిన కానుక ఈ విజయమని అన్నారు. నీళ్లు, నిధులు నియామకాలు, ఆత్మగౌరవం లక్ష్యం నెరవేర్చడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందనే దానికి ఈ ఫలితాలు నిదర్శనమని అన్నారు. దొరల తెలంగాణ పాలన పోయి ప్రజల తెలంగాణ వచ్చిందని ఇది ప్రజల విజయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, జ్ఞానేశ్వర్ రెడ్డి, లక్ష్మణ్, వెంకటయ్య గౌడ్, తరుణ్ ,రాజేష్, శివ, మఖ్దుంపూర్ ఉప సర్పంచ్ సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వీట్లు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని వారు తెలిపారు. అనంతరం పెద్ద ఎత్తున టపాకాయలు కాల్చి ఒకరినోకరు అభినందనలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి స్థానిక ఎంపిటిసి మహమ్మద్ గౌస్. నాయకులు రబ్బాని మల్లికార్జున్ రెడ్డి వెంకటేష్ గౌడ్. హరి గౌడ్. ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** బీఆరెస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పై 14600మెజరిటితో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిరుధ్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా నవాబ్ పేట మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి జై కాంగ్రెస్ నినాదాలు చేస్తూ ఆనందోత్సాహాలతో అనిరుధ్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.జడ్చర్ల నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి కోసం పని చేస్తామని అనిరుధ్ రెడ్డి వెంటనే ఉంటామన్నారు.

**కొత్తకోట మేజర్‌న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థి జీ మధుసూదన్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపు సాధించటంతో ఆదివారం కొత్తకోట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బానసంచాలు పేర్చుతూ ప్రజలకు సీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లెపాగు ప్రశాంత్ మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అహర్నిశలు కృషిచేసి జి మధుసూదన్ రెడ్డి గెలుపు కోసం పాటుపడ్డారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ అవినీతి, సొల్లు మాటలను ప్రజలు అసహ్యించుకొని మార్పు కోరి బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీని గెలిపించడం సంతోషించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ బోయేజ్, మాజీ జెడ్పిటిసి పిజే బాబు, మాజీ ఎంపీపీ రావుల సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అరుణ శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, లతీఫ్, మిస్సేక్ , భాస్కర్ యాదవ్, జెసిబి











రాములు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ సంబరాలు

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ తూడి మెగా రెడ్డి విజయ సంబరాలు అంబరాన్ని ఉంటాయి. కార్యకర్తలు,యువకులు, పెద్దవాళ్లు డిజే పాటలతో చిందులు వేశారు.ఒక ఎంపిటిసి మంత్రిపై గెలవడం ఒక సంచలనమని కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# మహబూబ్‌నగర్‌లో విజయ ఢంఖా మోగించిన కాంగ్రెస్

- మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి ఓటమి
- రెండు స్థానాలకే పరిమితమైన బిఆర్‌యస్
- వనపర్తిలో మంత్రి కారుపై దాడి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులు మెజార్టీ స్థానాలో విజయ ఢంఖా మ్రోగించారు. మొత్తం 14 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల పోలింగ్ జరుగగా ఆదివారం ఫలితాలు వెలువడ్డాయి. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సియం అభ్యర్థి రేవంత్ రెడ్డి సమీప ప్రత్యర్థి బిఆర్‌యస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి 32, 800 మెజార్టీతో కొడంగల్‌లో విజయం సాధించారు. ఉమ్మడి జిల్లాకు చెందిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి నిరంజన్ రెడ్డి ఎన్నికల్లో ఓడిపోయారు. మంత్రి నిరంజన్ రెడ్డి ఓడిపోయి కౌంటింగ్ కేంద్రం నుండి తిరుగు ప్రయాణం అవుతుండగా కొంతమంది ఆయన కారు పై దాడి చేయడంతో అద్దాలు పగిలాయి అని సమాచారం. మహబూబ్‌నగర్‌లో మరో మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఓడిపోతున్నానని తెలిసి కౌంటింగ్ కేంద్రం నుండి బయటకు వెళ్తుండగా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నడిగడ్డ ప్రాంతంలోని అలంపూర్ గద్వాల రెండు నియోజకవర్గాల విజయంతో టిఆర్‌యస్ సరిపెట్టుకుంది. రాజకీయ పరిశీలకులు, విశ్లేషకులు, మేధావుల అంచనల మెరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ విజయం సాధించడంతో 12 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగారు. కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీచేసిన మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలోని మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుండి యెన్నం శ్రీనివాస్ రెడ్డి తమ సమీప ప్రత్యర్థి మంత్రి శ్రీనివాస్ గౌడ్‌పై 16,992 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. జడ్చర్ల నుండి అనురూధ్ రెడ్డి తన సమీప ప్రత్యర్థి యంఎల్‌ఏ లక్ష్మారెడ్డిపై 14,570 ఓట్లతో గెలుపొందారు. దేవరకద్ర నుండి జి. మధుసుదన్ రెడ్డి తన సమీప ప్రత్యర్థి బిఆర్‌యస్ అభ్యర్థి ఆల వెంకటేశ్వర రెడ్డి 907 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.



అదేవిధంగా నారాయణపేట నియోజకవర్గం నుండి పర్ణిక రెడ్డి తన సమీప ప్రత్యర్థి బిఆర్‌యస్ అభ్యర్థి యస్ రాజేందర్ రెడ్డి పై 7,950 ఓట్లతో గెలుపొందారు. మక్తల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి వాకిట శ్రీహరి తన సమీప ప్రత్యర్థి చిట్టెం రాంమోహన్ రెడ్డి పై 17,555 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ నుండి జూపల్లి కృష్ణారావు సమీప బిఆర్‌యస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డిపై 28,981 ఓట్లతో గెలుపొందారు. కల్వకుర్తి నుండి కసిరెడ్డి నారాయణ రెడ్డి సమీప బిజెపి అభ్యర్థి తళ్ళోజి ఆచారి పై 5410 ఓట్లతో గెలుపొందారు. అచ్చంపేట్ నుండి డా॥ వంశీకృష్ణ తన సమీప ప్రత్యర్థి బిఆర్‌యస్ అభ్యర్థి 49,326 మెజార్టీతో గెలుపొందారు. నాగర్‌కర్నూల్ నియోజవర్గం నుండి కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తన సమీప బీఆర్‌యస్ అభ్యర్థి మర్రి జనార్ధన్ రెడ్డి పై 5,371 ఓట్లతో మెజార్టీతో గెలిచారు. వనపర్తి జిల్లాలోని వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి తూడి మేఘారెడ్డి తన సమీప ప్రత్యర్థి మంత్రి నిరంజన్ రెడ్డిపై 24,200 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. షాద్‌నగర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఈర్లపల్లి శంకర్ తన సమీప ప్రత్యర్థి బిఆర్‌యస్ అభ్యర్థి అంజయ్య యాదవ్‌పై 16,992 మెజార్టీతో గెలుపొందారు. ఘనవిజయం సాధించారు. టిఆర్‌యస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి సరితపై 7,681 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలంపూర్ బిఆర్‌యస్ అభ్యర్థి విజేయుడు తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ పై 30,700 మెజార్టీతో గెలుపొందారు. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ జిల్లా ఓట్ల లెక్కింపు కేంద్రం పాలమూరు యూనివర్సిటీలో నిర్వహించారు. దేవరకద్ర, మహబూబ్‌నగర్, జడ్చర్ల నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జరిగింది. దేవరకద్ర నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ఉత్కంఠతకు దారి తీసింది. ప్రతి రౌండ్‌లో టిఆర్‌యస్, కాంగ్రెస్ మధ్య స్వల్ప ఓట్ల లీడ్ రావడంతో ఈ రెండు పార్టీల్లో టెన్షన్ మొదలైంది. చివరి రౌండుల్లో కాంగ్రెస్ అభ్యర్థి జి. మధుసుధన్ రెడ్డి స్వల్ప ఓట్ల మెజార్టీతో గట్టెక్కారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి పై మేఘూరెడ్డి ఘన విజయం

## - ప్రతి రౌండ్‌లో ఆధిక్యత సాటిన కాంగ్రెస్ అభ్యర్థి - మేఘూరెడ్డి తన ప్రత్యార్థి నిరంజన్ రెడ్డి పై 24వేల ఓట్లతో గెలుపు

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూడి మేఘారెడ్డి విజయ కేతనం ఎగరవేశారు. ఆదివారం వనపర్తి వ్యవసాయ మార్కెట్ గోదాంలో ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేఘారెడ్డి తన సమీప బీఆర్ ఎస్ అభ్యర్థి సింగిరేడ్డి నిరంజన్ రెడ్డి పై 24వేల 2వందల భారీ మెజారిటీతో గెలుపొందారు. ఉదయం 8గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ముందుగా పోస్టల్ బ్యాలేట్ ఓట్ల ను లెక్కించారు.కాంగ్రెస్ పార్టీ కి 1646ఓట్లు రాగా, బీఆర్ ఎస్ కు 526ఓట్లు వచ్చాయి. అదే విధంగా మొత్తం 2లక్షల 10వేల 739 ఓట్లు ఫోల్ అయ్యాయి. మొత్తం 24 రౌండ్స్ తో ఓట్ల లెక్కింపు జరిగింది.మొదటి విడతలో బీఆర్ ఎస్ అభ్యర్థి నిరంజన్ కి 7వందలకు పైగా అధిక్య సాధించారు. ఇంకా రెండో రౌండ్ నుంచి 22వ రౌండ్ వరకు ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేఘారెడ్డికి ఆధిక్యత పరం పరం కొనసాగింది. ఏఒక్క రౌండ్ లో కూడా బీఆర్ఎస్ అభ్యర్థి నిరంజన్ రెడ్డి కి ఎక్కువ ఓట్లు రాలేదు. కాంగ్రెస్ అభ్యర్థి మేఘారెడ్డి కి లక్ష 5వేల 469 ఓట్లు వచ్చాయి. బీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థి నిరంజన్ రెడ్డి కి 81వేల 269 ఓట్లు వచ్చాయి. నిరంజన్ రెడ్డి పై మేఘారెడ్డి 24వేల 2వందల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఓట్ల లెక్కింపు జరుగుతుండగానే బీఆర్ ఎస్ అభ్యర్థి నిరంజన్ రెడ్డి కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లి పోయ్యారు. ఓట్ల లెక్కింపు అనంతరం ఎన్నికల అధికారి మేఘారెడ్డి కి గెలుపొందిన పత్రాన్ని అందజేశారు.






***- మార్కెట్ యార్డు నుంచి విజయోత్సవ ర్యాలీ....***

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేఘారెడ్డి గెలుపొందిన అనంతరం మార్కెట్ యార్డు నుంచి విజయోత్సవ ర్యాలీ కొనసాగింది.వేలాది కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల,ప్రజల మధ్యన మేఘారెడ్డి టాప్ లేని వాహనంపై ఊరేగింపు లో పాల్గొన్నారు. వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేఘారెడ్డి కి మద్దతు గా పట్టణంలో పెద్ద ఎత్తున బానా సంచాలు కాల్చారు.విజయోత్సవ ర్యాలీ మందు డప్పుల మేళాలతో,నృత్యాలతో ఊరేగింపు కొనసాగింది. ఊరేగింపుతో పాటు వనపర్తి పట్టణం టపాసుల శబ్దాలతో మారుమ్రోగింది. కాంగ్రెస్ అభ్యర్థి మేఘారెడ్డి మాట్లాడుతూ ఇది ఆత్మ గౌరవ విజయమని ఆయన అభివర్ణించారు. ఈ విజయం వనపర్తి సెగ్మెంట్ ప్రజలందరిదని ఆయన చెప్పారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# మఖ్తల్ ఎమ్మెల్యేగా వాకిటి శ్రీహరి 17,525 ఓట్ల మెజారిటీతో విజయం

## - జేజేలు పలికిన మఖ్తల్ ప్రజలు




**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మఖ్తల్ నియోజకవర్గ నూతన ఎమ్మెల్యేగా బడుగు బలహీన వర్గాల నేత, లోకల్ వ్యక్తి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి అఖండ విజయం సాధించారు. ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం నుంచి దాదాపుగా ప్రతి రౌండ్ లోనూ ఆధిక్యం కనబరుస్తూ...రాజకీయ ఉద్దండులైన వారికి ముచ్చెమటలు పట్టిస్తూ 17వేలకుపైగా మెజారిటీతో గెలిపించి శాసనసభలో అడుగుపెట్టనున్నారు. ప్రారంభం నుంచి బలమైన అభ్యర్థిగా బరిలో నిలిచిన వాకిటి శ్రీహరి, అన్ని వర్గాలను కలుపుకుని పోయి, చిరస్మరణీయ విజయాన్ని నమోదు చేసుకుని, మఖ్తల్ నియోజకవర్గ చరిత్రలో తన పేరును స్వర్ణాక్షరాలతో లిఖించుకున్నారు. ప్రతిఒక్కరూ వాకిటి శ్రీహరిని తమ వ్యక్తిగా భావించడం వల్లే ఇంతటి అద్భుత విజయం దక్కిందని, ఈ సందర్భంగా తనకు అండగా నిలిచిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా వివరాలు చూస్తే. మొత్తం ఓట్లు 2,42,254 మందికాగా, 1,86,860 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరికి 74,917 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డికి 57,392 ఓట్లు వచ్చాయి. ఇక బీజేపీ నుంచి బరిలో దిగిన జలంధర్ రెడ్డికి 45, 455 ఓట్లు వచ్చాయి. నాలుగో స్థానంలో బీఎస్పీ అభ్యర్థి వర్కటం కు 2454 ఓట్లు వచ్చాయి. రౌండ్లవారీగా చూస్తే, తొలి రౌండ్ లో కాంగ్రెస్ కు 412 ఓట్ల ఆధిక్యం రాగా, రెండో రౌండ్ లో బీఆర్ ఎస్ కు 202 ఓట్లు, మూడో రౌండ్ లో బీఆర్ ఎస్ కు 561 ఓట్ల ఆధిక్యం లభించింది. ఆ తర్వాత నాలుగో రౌండ్ లో కాంగ్రెస్ కు 489 ఓట్ల ఆధిక్యం, అయిదో రౌండ్ లో కాంగ్రెస్ కు 992 ఓట్ల ఆధిక్యం, ఆరో రౌండ్ లో బీఆర్ఎస్ కు 129 ఓట్లు, ఏడో రౌండ్ లో బీఆర్ఎస్ కు 119 ఓట్ల ఆధిక్యం దక్కింది. ఆ తర్వాత ఎనిమిదో రౌండ్ లో కాంగ్రెస్ కు 1554 ఓట్లు, తొమ్మిదో రౌండ్ లో కాంగ్రెస్ కు 515 ఓట్లు, పదో రౌండ్ లో కాంగ్రెస్ కు 1028 ఓట్లు, పదకొండో రౌండ్ లో కాంగ్రెస్ కు 1165 ఓట్లు, 12వ రౌండ్ లో కాంగ్రెస్ కు 1891 ఓట్ల ఆధిక్యం, 13వ రౌండ్ లో కాంగ్రెస్ కు 2248 ఓట్ల ఆధిక్యం, 14వ రౌండ్ లో కాంగ్రెస్ కు 1253 ఓట్ల ఆధిక్యం దక్కింది. 15వ రౌండ్ లో కాంగ్రెస్ కు 1453 ఓట్ల ఆధిక్యం, 16వ రౌండ్ లో కాంగ్రెస్ కు 1075 ఓట్ల ఆధిక్యం, 17వ రౌండ్ లో కాంగ్రెస్ కు 793 ఓట్ల ఆధిక్యం, 18వ రౌండ్ లో కాంగ్రెస్ కు 824 ఓట్ల ఆధిక్యం, 19వ రౌండ్ లో కాంగ్రెస్ కు 1596 ఓట్ల ఆధిక్యం, 20వ రౌండ్ లో కాంగ్రెస్ కు 1069 ఓట్ల ఆధిక్యం రాగా, ఆఖరి రౌండ్ అయిన 21వ రౌండ్ లో బీఆర్ ఎస్ కు కేవలం 81 ఓట్ల స్వల్పఆధిక్యం లభించింది. దీనికితోడు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు మొత్తం 958 నమోదు కాగా, ఇందులో కాంగ్రెస్ కు 531 ఓట్ల మెజారిటీ దక్కింది. దీంతో మొత్తం అన్ని రౌండ్లు కలుప్నుకని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి 17,525 ఓట్ల మెజారిటీ సాధించి కనివినీ ఎరుగని రీతిలో అద్భుత విజయం సాధించారు. విజయం సాధించిన అనంతరం ప్రజలు, కార్యకర్తలు జేజేలు పలికారు. మఖ్తల్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం, పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నేతలు బాలక్రిష్ణారెడ్డి, కొత్త కోట సిద్దార్థరెడ్డి, లక్ష్మారెడ్డి, గవినోళ్ల గోపాల్ రెడ్డి, రవికుమార్ యాదవ్, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, గడ్డంపల్లి హన్మంతు, కోళ్ల వెంకటేశ్, కావలి శ్రీహరి, కావలి ఆంజనేయులు, కల్లూరి రవికుమార్, శివరాంరెడ్డి, ఆనంద్ గౌడ్, గణేశ్ క్మర్, ఎ.రవికుమార్, కావలి రాజేందర్, నూరుద్దీన్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, ఫయాజ్, ఇతర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని సంబురాలు చేసుకున్నారు.

# భారీ మెజారిటీతో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు గెలుపు

## - 30 వేల 573 ఓట్ల మెజార్టీతో విజయుడు గెలుపు
## - ప్రతి రౌండ్లో విజయుడు గెలుపుకు అల్లంపూర్ ప్రజల పట్టం
## - నియోజకవర్గంలో సంబరాలు చేసుకున్న టిఆర్ఎస్ నాయకులు
## - ఎమ్మెల్సీ చల్లను అభినందించిన కార్యకర్తలు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని ఆదివారం రోజు శాసనసభ ఎన్నికల ఫలితాలలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ అలంపూర్ ఎమ్మెల్యే పార్టీ అభ్యర్థి విజయుడు భారీ మెజారిటీతో గెలుపొందారు. నియోజకవర్గంలోని కార్యకర్తలు ఓటర్లు ముక్తకంఠంతో విజయుడు గెలుపుకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ పై 30 వేల 573 ఓట్ల మెజార్టీతో విజయుడు విజయం సాధించారు. నియోజకవర్గంలోని 290 బూతులలో ఆదివారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా పాలిటెక్నిక్ కళాశాలలో లెక్కింపబడిన వివి పేట్లలో 21 రౌండ్ లలో ప్రతి రౌండ్లో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయయులకు విజయమే సాధించకుండా ముందుకు దూసుకొచ్చాడు. నియోజకవర్గంలో ఏడు మండలాలలో రెండు లక్షల 37 వేల ఓటర్లు ఉండగా అందులో నవంబర్ 30వ తేదీన జరిగిన శాసనసభ ఎన్నికలలో 1,97,398 ఓట్లు ఓటర్లు వేయగా అందులో బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడుకు 10,4,060 ఓట్లు పడగా, అందులో ఉద్యోగస్తుల బ్యాలెట్ ఓట్లు 290 పడ్డాయి. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ కు 73,487 ఓట్లు పడ్డాయి. అందులో ఉద్యోగస్తుల బ్యాలెట్ ఓట్లు 937 ఓట్లు పడ్డాయి. బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసన్నకుమార్ కు 6082 ఓట్లు పడగ ఉద్యోగస్తుల బ్యాలెట్ ఓట్లు 46 పడడం జరిగింది. బిజెపి ఎమ్మెల్యే పార్టీ అభ్యర్థి రాజగోపాల్కు 4711 ఓట్లు పడగా వాటిలో ఉద్యోగస్తుల బ్యాలెట్ ఓట్లు 81 పడడం జరిగింది.

**ప్రతి రౌండ్లో విజయుడుకే విజయం...** ఆదివారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జరిగిన అలంపూర్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపులో భాగంగా మొత్తం 21 రౌండ్లు ఓట్లను లెక్కింపు చేయగా మొదటి రౌండ్ నుండి చివరి రౌండ్ వరకు విజయుడుకే విజయం లభించడం జరిగింది. మొదటి రౌండ్లో 386 ,రెండవ రౌండ్లో 2104, మూడవ రౌండ్ లో 3431 ఓట్లు నాలుగో రౌండులో 5339 ఓట్లు ఐదవ రౌండ్లో 7871, ఆరు వ రౌండ్ లో 10560 ,ఏడవ రౌండ్లో 11092, 8వ రౌండ్లో 13920, 9వ రౌండ్ లో 14,624 ,పదవ రౌండ్లో 16116, 11వ రౌండ్ లో 17766,12 రౌండ్ లో 19274, 13వ రౌండ్ లో 22 వేల 126, 14వ రౌండులో 23,233 15వ రౌండ్ లో 25292, 16వ రౌండ్ లో 26,265 ,17వ రౌండ్ లో 26,260, 18వ రౌండులో 28202, 19వ రౌండ్లో 30,581, 20వ రౌండ్ లో 30,752 ,21 వా రౌండ్లో 31,220, ఓట్లు టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయలకు ప్రతి రౌండ్లో గెలుపు దిశగా మెజార్టీ రావడంతో సమీప కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ పై 30573 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగిందని అలంపూర్ ఆర్ వో డి చంద్రకళ తెలిపారు. గతంలో 2018 సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా అబ్రహం 44 వేల మెజార్టీతో గెలుపొందడంతో, 2023లో అదే టిఆర్ఎస్ పార్టీ నుండి విజయుడు 30 వేల 573 ఓట్లతో గెలుపొందారు.

**చల్ల ఆశీస్సులతో గెలుపొందిన విజయుడు..** నియోజకవర్గంలోని బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి ఆశీస్సులతో భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగిందని నియోజకవర్గంలోని ఓటర్లు నాయకులు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం కొత్తకోట ప్రకాష్ రెడ్డి మాజీ ంపీ మంద జగన్నాథం, నలుగురు కలిసి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించలేకపోయారని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి ఒక్కడే తన భుజస్కందాలపై విజయుడు గెలుపు కొరకు అహర్నిశలు కార్యకర్తల ప్రజల ఓటర్ల మధ్య ఉండి విజయ్ విజయం సాధించడం జరిగిందని నియోజకవర్గంలో చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలోని ఉన్న ఏడు మండలాలలో ఓటర్లు వన్ సైడే తీర్పు ఇచ్చారని కార్యకర్తలు తెలిపారు.

**కార్యకర్తలలో ఆనందోత్సవాలు...** టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ డి గెలుపు విజయం కావడంతో నియోజకవర్గంలోని ఆయా మండల గ్రామాలలో టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణ సంచాలు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. అల్లంపూర్ నియోజకవర్గం అల్లంపూర్ ,ఉండవల్లి, మానవ–పాడు ,ఇటిక్యాల, వడ్డేపల్లి ,రాజోలి ,ఐజ, మండలాలలో ఓటర్లు విజయుడు గెలుపుకు సహకారం అందించడంతో ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అల్లంపూర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయుడు గెలుపొందడంతో అల్లంపూర్ నియోజకవర్గం ఎన్నికల జిల్లా ఇన్చార్జి అనురాధ ,ఆర్వో డి చంద్రకళ గెలిచిన ఎమ్మెల్యే ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.





# అంబరాన్నంటిన సంబరాలు

## - మహబూబ్‌నగర్ పట్టణంలో భారీ ర్యాలీ





**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే గా ఎన్నం శ్రీనివాస్ రెడ్డి గెలుపుపై ఆనందం వ్యక్తం చేస్తూ మహబూబ్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ పై 16992 వేల ఓట్ల మెజార్టీతో శ్రీనివాస్ రెడ్డి గెలిచారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ ముందు ప్రధాన రహదారి తో పాటు పట్టణంలోని పలు చౌరస్తాలో పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. యువకులు ద్విచక్ర వాహనంపై జై కాంగ్రెస్ నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఆనందోత్సాహాలతో ఎన్నం శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలుకోసం ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి కోసం పని చేసేందుకు శ్రీనివాస్ రెడ్డి వెంటే ఉంటామన్నారు.














# అచ్చంపేటలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గెలుపు







**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడిన విషయం తెలిసిందే నాగర కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎన్నికల కౌంటింగ్ నిర్వహించారు మొదటి రౌండ్ నుంచే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ భారీ ఆధిక్యం కనబరుస్తూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గువ్వల బాలరాజు పై 49326 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు మొత్తం అచ్చంపేట అసెంబ్లీ ఎన్నికల్లో 242129 ఓట్లు ఉండగా అందులో 193640 ఓట్లు పోల్ కావడం జరిగింది ముఖ్యంగా వంశీకృష్ణకు 113761 ఓట్లు గువ్వల బాలరాజుకు 65661 ఓట్లు రావడం జరిగింది కౌంటింగ్ మద్యలో మీడియాతో మాట్లాడుతూ అచ్చంపేటలో కాంగ్రెస్ గెలుపు ప్రతి కార్యకర్త గెలుపు అని అహంకారానికి ఆత్మాభిమానానికి జరిగిన ఎన్నికలలో ప్రజలే గెలిచారని తెలిపారు తెలంగాణ ఇచ్చిన తెలంగాణలో సోనియమ్మ రాజ్యం రాబోతుందని నల్లమల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు అచ్చంపేటలో ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు కాంగ్రెస్ పార్టీ గెలుపుతో భారీ ఎత్తున విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు అచ్చంపేటలో ఎన్ఎస్ యుఐ నేతలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఎగరవేసారు. అనంతరం గెలుపొందిన అభ్యర్థికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపిరామ్ గెలుపు ధృవపత్రం అందించారు వంశీకృష్ణ వెంట వంశీకృష్ణ సతీమణి అనురాధ. కొయ్యల శ్రీనివాసులు. అడ్వకేట్ రాజేందర్. చత్రు నాయక్ .మాజీ ఎంపీపీ రామనాథం. నర్సయ్య యాదవ్. కటకం రఘు. అజయ్ యాదవ్. సంతోష్. గిరి వర్ధన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయం



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలుగా గెలిచిన అభ్యర్థులు మహబూబ్నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి దేవర కద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిలు గెలుపొందడంతో విజయం సిగ్నల్ చూపిస్తున్నా ఎమ్మెల్యేలు.

## కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గెలుపు

### - 5374 ఓట్ల మెజార్టీ- భారీ విజయోత్సవ ర్యాలీ




**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి విజయం సాధించారు ఆదివారం వెలువడిన ఫలితాలలో తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డి పై 5371 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు మొదటి రౌండ్ నుండి 16వ రౌండ్ వరకు ఉత్కంఠ భరితంగా లెక్కింపు సాగింది తెలకపల్లి మండల ఓట్లతో రాజేష్ రెడ్డి విజయం ఖాయమైంది రాజేష్ రెడ్డి గెలుపుతో నియోజకవర్గంలో సంబరాలు జరుపుకున్నారు కార్యకర్తలు, నాయకులు, పార్టీ శ్రేణులు నాగర్కర్నూల్ కౌంటింగ్ కేంద్రానికి చేరుకుని గెలుపు అనంతరం రాజేష్ రెడ్డి తన తండ్రి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తో కలిసి భారీ ర్యాలీలో పాల్గొన్నారు నెల్లికొండ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది నాగర్ కర్నూల్ లో 30 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేశారు ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గ ప్రజలు తిరుగుబాటు చేశారన్నారు ప్రజలకు మంచి పాలనందిస్తానని హామీ ఇచ్చారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీలు అమలు జరుగుతుందన్నారు.

## కాంగ్రెస్‌కు అత్యధిక మెజార్టీ అందించిన గ్రామంగా నిలిచిన తాండ్ర



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆదివారం వెలువడ్డాయి, నియోజవర్గంలో ఏ గ్రామంలో ఇవ్వని విధంగా కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ అందించిన గ్రామంగా తాండ్ర గ్రామం నిలిచింది. మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో 1822 ఓట్లు పోల్ అవ్వగా, కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కి 1065, బిజెపి అభ్యర్థి తల్లోజు ఆచారి కి 306, టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి 287, బిఎస్పి అభ్యర్థి కొమ్ము శ్రీనివాస్ యాదవ్ కు 96, ఇతరులకు 67 ఓట్లు పోల్ అయ్యాయి, తాండ్ర గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కి 751 ఓట్ల మెజార్టీ రావడం పట్ల కాంగ్రెస్ యువ నాయకుడు కాయితి ఆశదీప్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి 5410 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గ్రామంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో సంబరాలు జరుపుకున్నారు, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని సంతోషం వ్యక్తం చేశారు, గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కారం చేస్తానని ఈ సందర్భంగా ఆశదీప్ రెడ్డి హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు, గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గద్వాల కోటపై మరోసారి గులాబీ జెండా

- కాంగ్రెస్ పై 7036 మెజార్టీతో బిఆర్ఎస్ విజయం
- అంబరాన్నంటిన బిఆర్ఎస్ నాయకుల సంబరాలు
- ఉత్కంఠభరితంగా సాగిన ఓట్ల లెక్కింపు



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల కోటపై మరోసారి గులాబీ జెండా ఎగిరింది. కాంగ్రెస్ అభ్యర్థి సరిత పై 7036 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. బిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్దే నన్ను మళ్ళీ గెలిపించిందని బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి విజయం సాధించిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు రంగులు చల్లుకుని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. క్లిష్ట పరిస్థితుల్లో కూడా నన్ను ప్రజలు వెన్నంటే ఉంది గెలిపించారన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్ తో పాటు నడిగడ్డ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

***- ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపు***



సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కపు సర్వత్రా ఉత్కంఠ భరితంగా సాగింది ఉదయం 8 గంటలకు గద్వాలలో ప్రారంభమైన కౌంటింగ్ మొదట నుండి బిఆర్ఎస్ ఆధిక్యత కనబరుస్తూ వచింది. 11వ రౌండ్ వరకు 9630 వరకు బిఆర్ఎస్ ఆధిక్యత ప్రదర్శిస్తూ.. 12వ రౌండ్ నుండి తగ్గుముఖం పట్టింది. దింతో కాంగ్రెస్ నాయకులు కొద్ది ఓట్ల మెజార్టీ తో అయినా విజయం సాధిస్తామని ఆశగా ఎదురు చూసినా నిరాశే మిగిలింది. 7036 ఓట్ల మెజార్టీ తో నడిగడ్డ ఎమ్మెల్యే స్థానాన్ని గులాబీ కైవసం చేసుకుంది. అలాగే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుండి పోటీ చేసిన గొంగళ్ల రంజిత్ కుమార్ మూడో స్థానంలో ఉంటూ మంచి పోటీ ఇచ్చారు.

***- బిఆర్ఎస్ నాయకుల సంబరాలు***

నడిగడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరడంతో బిఆర్ఎస్ నాయకుల



సంబరాలు అంబరాన్నంటాయి. గులాబీ జెండాలతో వార్డుల్లో తిరుగుతూ.. రంగులు చల్లుకుని సంబరాలు చేసుకున్నారు. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఇంటికి చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తమ నాయకుడిని భుజాలపై మోస్తూ.. సంతోషాన్ని పంచుకున్నారు.

# కల్వకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి గెలుపు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడ్డాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నంలోని సివిఆర్ ఇంజనీరింగ్ కళాశా లలో కల్వకుర్తి నియోజకవర్గం ఎన్నికల కౌంటింగ్ నిర్వహించారు. ఉత్కంఠగా సాగిన ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, బీజేపి అభ్యర్థి తల్లోజు ఆచారి పై 5410 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి 75858, బిజెపి అభ్యర్థి తల్లోజు ఆచారి కి 70448, బి ఆర్ ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ కు 42847 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ లో కాంగ్రెస్ అభ్యర్థికి 800, బీజేపి అభ్యర్థి కి 479, బిఆర్ఎస్ అభ్యర్థి కి 209 ఓట్లు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. గెలుపొందిన నారాయణరెడ్డికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీను నాయక్ గెలుపు ధృవపత్రం అందజేశారు. కాంగ్రెస్ బిజెపి పార్టీల మధ్య రౌండ్ రౌండ్ కు నువ్వా నేను అన్నట్లుగా సాగిన ఉత్కంఠ పోరులో ఆచారి ఓటమి చెందారు. బిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ మూడో స్థానానికి పరిమితమయ్యారు. కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ అధికారులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచ కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కసిరెడ్డి




నారాయణరెడ్డి తెలిపారు. కేవల్ ఐ పూర్తి చేయడమే కాకుండా విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అదేవిధంగా బీజేపి అభ్యర్థి తల్లోజు ఆచారి మాట్లాడుతూ ప్రజా తీర్పును గౌరవిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు, ఆరోసారి ఆచారి ఓటమి చెందడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు, దిగ్భ్రాంతికి గురయ్యారు. ఎన్నికల్లో ఓటమి చెందిన ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పోరాడుతానని ఆచారి పేర్కొన్నారు.

# కొడంగల్ గడ్డపై కాంగ్రెస్ జెండా

**కోస్గి టౌన్ మేజర్ న్యూస్ :** టిఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పై టిపిసిసి సభ్యులు రేవంత్ రెడ్డి గెలుపొంది కొడంగల్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరవేశారు. ఆదివారం తెలంగాణ ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ఎన్నికల ఫలితాలలో టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ రెడ్డి పై 32,532 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గత నెల 30న జరిగిన ఎన్నికల్లో 1,95,187 మంది (పోస్టల్ బ్యాలెట్ తో సహా) ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో రేవంత్ రెడ్డికి 1,07429 ఓట్లు రాగా, ప్రత్యర్థి నరేందర్ రెడ్డి కి 74,897 ఓట్లు వచ్చాయి. మున్సిపాలిటీ కేంద్రంలోని పలు వార్డులలో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కొడంగల్ బిడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని పాలించనున్నారని నియోజకవర్గ అభివృద్ధి వేగంగా జరగనుందని పలువురు ఆశావాహం వ్యక్తం చేస్తున్నారు.




రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి గెలుపు పత్రాన్ని అందుకుంటున్న దృశ్యం.